సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 01, ఫిబ్రవరి 2024 పేజీలు - 8

# ఆకుల అంజనేయులకు నివాళ్ళులు అర్పించిన జిట్టా బాలకృష్ణారెడ్డి



భువనగిరి మేజర్‌న్యూస్ ః తెలంగాణ ఉద్యమకారులు, సీనియర్ న్యాయవాది,భువనగిరి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు అకుల అంజనేయులు మరణించడంతో వారి పార్ధివ దేహనికి తెలంగాణ ఉద్యమకారులు జిట్టా బాలకృష్ణారెడ్డి ఘనంగా నివాళ్ళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సానుభూతిని ప్రకటించారు.

# సూర్య దినపత్రిక కృషి అభినందనీయం

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలోని మున్నూరు కాపు సంఘంలో కొండపైన వర్తక సంఘం ఆత్మీయ అభినందన సభలో విప్ మాట్లాడుతూ నిజ నిజాలను నిర్భయంగా వెలికి తీసేది సూర్య దినపత్రిక అని అన్నారు. ప్రభుత్వానికి, అధికారులకు మధ్య వారిదిగా బలహీన వర్గాలకు అండగా ప్రజల పరిష్కారం కోసం నిజాలను నిర్భయంగా వెలికి తీయడంలో సూర్య దినపత్రిక అండగా నిలిచిందన్నారు. సూర్య దినపత్రిక నూతన సంవత్సరం 2024 క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, భరత్ గౌడ్, కానుగు బాలరాజ్, ముక్కెర్ల మల్లేష్, రమేష్, రాజు, తడక వెంకటేష్, వీరయ్య, బిక్షపతి, హేమెందర్, కొండపైన వర్తక సంఘం తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 6,7,8,9 తేదిలలో "ఉజ్జీవ మహాసభలు"పాస్టర్ జీవరత్నం

భువనగిరి(ఆలేరు) మేజర్‌న్యూస్ఃఈనెల 6,7,8,9 తేదిలలో ఆలేరు ప్రాంతంలోని ఆలేరు-షారాజీపేట రోడ్డు అండర్ పాస్ వద్ద గల ఐపిసి వారి 1.75 ఏకరాలలో జరుగు "ఉజ్జీవ మహ సభల"ను దేవుని మహిమకారంగా జరుగుతున్నదని,01.02.2024 రోజున "విజ్ఞాపన ప్రార్ధన"లు జరుగుతున్న సందర్బంగా అందరు దైవజనులు సకాలంలో రాగలరని పాస్టర్లు జీవరత్నం తెల్పారు.

# ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ కార్యక్రమం





నల్లగొండ జిల్లా బ్యూరో

ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పీఎం-జన్‌మన్) కార్యక్రమం కింద కేంద్ర ప్రభుత్వం ఆదివాసీ చెంచు సమూహాలను ప్రధాన స్రవంతి లోకి తీసుకువచ్చి అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపుకలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాచ మహా అభియాన్(పీఎం-జన్‌మన్) కార్యక్రమం కింద ఆయా శాఖలు జిల్లాలో 4 మండలాలలో 8 చెంచు హ్యాబి టేషన్ లలో చేపట్టే కార్యక్రమాలు సమీక్షించారు. కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖతో పాటు 8 అనుబంధ లైన్ మంత్రిత్వ శాఖలు ఈ కార్యక్రమాలు అమలు చేస్తాయని ఆయన వివరించారు. ఈ పథకం ఆర్ధిక సంవత్సరం 2023-24 నుండి 2025-26 వరకు అమలు చే యబడుతుందన్నారు. 11 కీలకమైన అంశాలపై దృష్టి సారించి మొత్తం రూ.24,104 కోట్ల రూపాయల బడ్జెట్ కేంద్ర ప్రభుత్వం కేటాయింపు చేసినట్లు తెలిపారు. నల్లగొండ జిల్లాలోని తిరుమలగిరి సాగర్, చందంపేట, గుండ్లపల్లి, నేరేడుగొమ్ము, మండలాల పరిధిలోని నెల్లికల్, చిత్రియాల, గోనబోయిన పల్లె, కంబాలపల్లి, రేకుల వలయం, పొగిళ్ల, తిమ్మాపూర్, గన్నేరులపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని చెంచు జనాభాకు ఈ సంక్షేమ కార్యక్రమాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పథకం కింద జిల్లా గ్రామీణాభివృది సంస్థ ద్వారా 281 కుటుంబాలకు ఉపాధి హామీ జాబ్ కార్డులు వెంటనే అంద జేయాలని, స్వయం సహాయక గ్రూప్‌ల ద్వారా వారి జీవనోపాదులకు రుణం మంజూరు చేయాలని ఆదేశించారు. ఎంపిడిఓలు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. మిషన్ భగీరథ ద్వారా అన్ని గృహాలకు నల్లాల ద్వారా మంచి నీటి సదుపాయం కల్పించాలని మిషన్ భగీరథ ఈఈ ని ఆదేశించారు. ఇందుకు ఇంట్రా ద్వారా పైపు లైన్, ఓహెచ్ఎస్ఆర్ నిర్మాణం ప్రతి పాదనలు పంపాలని ఆదేశించారు. విధ్యా శాఖ ద్వారా బడి ఈడు పిల్లలు బడిలో చేర్పించాలని ప్రభుత్వ పాఠశాలలో టాయిలెట్ ల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. పౌర సరఫరాల శాఖ ద్వార పేద చెంచులకు అంత్యోదయ కార్డ్‌లు అందజేయాలని ఆదేశించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా 11 అంగన్ వాడీలు పని చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. కౌమార దశ బాలికలకు రుతు సంబంధిత సమస్యలపై అవగాహన శిబిరాలు నిర్వహించాలని శానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేయాలని ఆదేశించారు. అంగన్ వాడి భవనాలు నిర్మాణం ప్రతి పాదనలు పంపాలని పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సిసి రోడ్లు కూడా నిర్మాణం చేయాలని ఆదేశించారు. డ్రైయిన్లు నిర్మాణం గ్రామాల వారీగా ప్రతి పాదనలు సిద్దం చేసినట్లు తెలిపారు. పశు సంవర్ధక శాఖ ద్వారా వారికి అవసరమైన మేకలు, పౌల్ట్రీ యూనిట్‌లు మంజూరు చేయాలని ఆదేశించారు. వైద్య శాఖ ద్వారా హెల్త్ క్యాంపులు నిర్వహించి హెల్త్ ప్రోఫైల్ రూపొందిచాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ ద్వారా అన్ని కుటుంబాలకు కరెంట్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. ఉద్యాన శాఖ ద్వారా సెరి కల్చర్ కు సర్వే చేయాలని అన్నారు. పి.వి. టి.జీల అధీనం లో ఉన్న భూములను రెవెన్యూ అధికారులు సర్వే చేసి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. సుదూర మారు మూల అదేవిధంగా పీఎం-జన్‌మన్ కింద ఆదివాసీ లకు ఆదార్ కార్డులు, బ్యాంకు అకౌంట్, కులం సర్టిఫికేట్, జన్‌దన్ బ్యాంకు అకౌంట్ మొదలగునవి వారి చేత దరఖాస్తు చేయించి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పివిటిజిలను జియో ట్యాగింగ్ చేయాలన్నారు. ఆదివాసీ లకు కిసాన్ క్రెడిట్, పిఎం క్రెడిట్ , పిఎం కిసాన్ సమ్మాన్ నిది, మొదలగు వాటిని ఇప్పించేలా ఆయన అధికారులను కోరారు. ఈ సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ అభివృద్ధి అదికారి రాజ్ కుమార్, ఆర్.డి. ఓలు రాములు(దేవరకొండ) చెన్నయ్య(మిర్యాలగూడ) సంబంధిత అదికారులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు దశాబ్దాలుగా కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తున్న యువనాయకులు రఫీ

## కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం నుండి విస్తృత ప్రచారం నిర్వహించి పార్టీ గెలుపు కు కృషి

## అంగ వైకల్యాన్ని లెక్క చేయకుండా బిఆర్ఎస్ ప్రభుత్వ వ్యతిరేక విధనాలపై వికలాంగుల పక్షాణ పోరాటం

## మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి లు పార్టీ అభివృద్ధి కోసం చేసిన కృషి లో రఫీ కృషి

## కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం లో అంచెలంచెలు గా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎదిగిన రఫీ



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలోని లక్ష్మీ పురం కాలనీ కి చెందిన షేక్ రఫీ గత రెండు దశబ్దాలు గా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. బాల్యంలో పోలియో తో రెండు కాళ్ళు కోల్పోయిన షేక్ రఫీ ఆత్మ విశ్వాసం కోల్పోకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గా పార్టీ బలోపేతానికి నడుంకట్టారు. వికలాంగుల సంఘం నాయకునిగా కాంగ్రెస్ పార్టీ నుండి ఎదిగి బీఆర్ఎస్ ప్రభుత్వం లో వికలాంగుల సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేసాడు.తొలుత కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం కోదాడ నియోజకవర్గ కార్యదర్శిగా పని చేసారు.అనంతరం పట్టణ అధ్యక్షునిగా నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గా ,ఉమ్మడి నల్గొండ జిల్లా అధికార ప్రతినిధిగా ,జిల్లా వికలాంగుల విభాగం సోషల్ మీడియా ప్రతినిధి గా ,ఉమ్మడి జిల్లా వికలాంగుల విభాగం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షునిగా, సూర్యాపేట జిల్లా అధ్యక్షునిగా,రాష్ట్ర కార్యదర్శిగా, ప్రస్థుతం రాష్ట్ర ప్రధాన

మిగతా 2లో

# భూక్యా శ్రీను సేవలు అభినందనీయం

## కమిషనర్ వెంకటేశ్వర నాయక్





కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : మునిసిపాలిటీ రెవిన్యూ విభాగం జూనియర్ అసిస్టెంట్ భూక్యా శ్రీను సేవలు అభినందనీయమని కమిషనర్ వెంకటేశ్వర నాయక్ అన్నారు. శ్రీను పదవీ విరమణ అభినందన సన్మాన ఆత్మీయ వీడ్కోలు నిర్వహించారు. శ్రీను దంపతులను ఘనంగా సత్కరించారు. మున్సిపల్ మేనేజర్ రమేష్, ఆర్వో విజయేందర్రెడ్డి, ఎస్సై యాదగిరి, అకౌంట్స్ ఆఫీసర్ శారద, హమీద్, రామారావు, సోమయ్య, పార వీరయ్య పాల్గొన్నారు.

# గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి

## ఎమ్మేల్యే పద్మావతి ఉత్తమ్

## సిపిఎమ్ ఆధ్వర్యంలో ఎమ్మేల్యే పద్మావతి ఉత్తమ్‌కు వినతి పత్రం





మునగాల, మేజర్ న్యూస్ : మండలంలోని అన్ని గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఎమ్మేల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సీసీ రోడ్డును ప్రారంభించి మాట్లాడారు. అన్ని గ్రామాలకు దశలవారీగా సీసీ రోడ్లు నిర్మిస్తామన్నారు. కాగా సీపీఎం ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ముల్కలపల్లి రాములు ఆధ్వర్యం లో గుడిసే వాసులకు ఇళ్ళ పట్టాలు ఇవ్వాలని, మండలంలో సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేసారు. మునగాల మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జెవివి ఆధ్వర్యం లో చెకుముకి సైన్‌స టాలెంట్ టెస్టు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమాల్లో ఎంపీపీ ఎలక బిందు, సర్పంచ్ వింతకాయల ఉపేందర్, రిటైర్డ్ హెచ్‌ఎమ్ ఓరుగంటి రవి, జెవివి బాధ్యులు జాఫర్ ,కాంగ్రేస్ పార్టీ నాయకులు ,సీపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎం.ఎల్.సి ఓటరుగా నామోదు చేసుకోవాలి

## 2020 నవంబర్ 1 నాటికి డిగ్రి పూర్తిచేసిన వారు అర్హులు

## ఓటు వున్నవారు సైతం మరల ధరకాస్తు చేసుకోవాలి

## కాంగ్రేస్ మండల నాయకులు రామ్‌కిరణ్



డిండి,మేజర్‌న్యూస్; రాబోయె ఎమ్ఎల్‌సి ఎన్నకల్లో ఓటురుగా పాల్గోనాలంటే అర్హత కల్గిన ప్రతి ఒక్కరు ముందు ఓట నామోదు కోసం ధరాకస్తు చేసుకోవాలని, పార్టి కార్య కర్తలు ఆ లాంటి వారని నామోదు చేసుకునే విదంగా సంసిద్దులను చేయాలని కాంగ్రేస్ మండల నాయకులు మాజి ఎమ్‌పిపి రామ్‌కిరణ్ కోరారు. ఆయన బుదవారం విలేకర్లతో మాట్లాడుతు, 2020 నవంబర్ 1 నాటికి డిగ్రి పూర్తి చేసి న వారందరు నామోదు చేసుకోవాలని, గతంలో ఎమ్ఎల్సి ఓటరు జాబాతాలో ఓటు వున్నప్పటికి తిరిగి మరల ప్రతి ఒక్కరు ధరకాస్తు చేసుకొవాలని, అది ఎన్నికల నియమావాలి అని తెలిపారు. అందు వల్లా పార్టి నాయకులు, ముఖ్య కార్యకర్తలు ప్రతి ఒక్కరిని చేర్పించాలని పిలుపునిచ్చారు. ఇందకు జనరల్ ఒటరు ఐడి కార్డు, ఆదార్‌కార్డు, చిరునామ, పాస్‌పోటో సైజు పోటో వుండాలని , ధరకాస్తు ద్వార కాని, లేదా ఆన్‌లైన్ ద్వార కాని, నామోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఓటు నామోదకు చివరి తేది ప్రిబ్రవరి ఆరు అని తెలిపారు. ఈ లోగా అందరు దరకాస్తు చేసుకోవాలని మనవి చేశారు.

# విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి



బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని ఎంపిపి చిమ్ముల సుధీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఖాజీపేట గ్రామంలో మన ఊరు మన బడి పథకం ద్వారా మంజూరైన 11.65 లక్షలతో ప్రాథమిక పాఠశాల అదనపు గదిని ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యలు అభ్యసించి ప్రగతిపథంలో నడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడివో సరిత, పీఏసియస్ వైస్ ఛైర్మన్ ఏనుగు కొండల్‌రెడ్డి, గౌడుగు చంద్రమౌళి, కొడిమాల శ్యాం సుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో బుద్ది చెప్పిన తీరు మారని బీఆర్ఎస్ పార్టీ

## – అతహర్



భువనగిరి మేజర్‌న్యూస్ఃమైనార్టీలను చట్టసభలలో వెళ్లకుండ అడ్డుకునే ప్రయత్నం చేయడం బీఆర్ఎస్ కు సిగ్గు చేటు అని కాంగ్రేస్ నాయకులు అతహర్ అన్నారు. ఈ సందర్బంగా మాటలాడుతు గవర్నర్ కోటలో ఎంఎల్‌సిలుగా ఎన్నికైన మైనార్టీ నాయకులు ఆమోర్ అలీఖాన్‌ను ప్రమాణ స్వీకారం చేయకుండ కోర్టులో కేసులు వేయడం,మైనార్టీలను అడ్డుకోవడం బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న సిగ్గుమాలిన చర్యలు అని అతహర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. గత వారం క్రితం మైనార్టీ నాయకులును గవర్నర్ కోటాలో ఎంఎల్‌సిగా నియమిస్తు ఉత్తర్వులు జారి చేసిన సంగతి తెల్సిన విషయం విధితమే. కాని బీఆర్ఎస్ నాయకులు కోర్టుకు పోవడం సిగ్గుమాలిన చర్య అని,గత ఎన్నికలలో మైనార్టీలు బీఆర్ఎస్ పార్టీని చిత్తు చిత్తుగా ఓడించిన సిగ్గు రాలేదని అన్నారు. మైనార్టీలను రాజకీయంగా ఎదగనీయకపోవడం చర్యలను బీఆర్ఎస్ నాయకులు మానకపోతే ,రానున్న రోజులలో ప్రతి ఎన్నికలలో ఓటుతో తగిన బుద్ది చెప్పుతామని హెచ్చరించారు.

# అర్దిక సహయం చేసిన బిజెపి రాష్ట్ర నాయకులు పి.వి శ్యాంసుందర్ రావు



భువనగిరి మేజర్‌న్యూస్ఃభువనగిరి పట్టణానికి చెందిన ఆర్ఎస్ఎస్ నగర సహ శారీరక్ ప్రముఖ్ దూస హేమంత్ తండ్రి చనిపోవడంతో ,విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు పివి శ్యాంసుందర్ రావు వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెల్పి,తన వంతుగా అ కుటుంబానికి రూ॥10వేల అర్ధిక సహయం అందజేసారు. ఈ సహయంను నర్ల నర్సింగ్ రావు చేతుల మీతగా అందించారు.

# జనతా టీవీ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంద శంకర్ మాదిగా



భువనగిరి మేజర్‌న్యూస్ఃజనతా టీవీ నూతన క్యాలెండర్‌ను ఎంఆర్‌పిఎస్ జాతీయ పోలిటి బ్యూరో సభ్యులు మంద శంకర్ మాదిగ చేతుల మీదిగా ఆవిష్కరించినారు. ఈ సందర్బంగా మంద శంకర్ మాటలాడుతు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నడిచేది జర్నలిజం అని ,జనతా టీవీ యాజమాన్యానికి మరియు జర్నలిస్టులకు శూభాకాంక్షలు తెల్పారు. ఈ కార్యక్రమములో ఎంఆర్‌పిఎస్ మండల నాయకులు పులేపాక వెంకటేశ్,పులిగిల్ల గిరి,మోత్కుపల్లి బిక్షపతి,జనతా టీవీ స్టాప్ రిపోర్టర్ షానూర్ బాబా తదితరులు పాల్గోన్నారు.

# రెండు దశాబ్దాలుగా కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తున్న యువనాయకులు రఫీ

(మొదటిపేజీ తరువాయి)

కార్యదర్శిగా భాధ్యతల నిర్వహిస్తూ కాంగ్రేస్ పార్టీ బలోపేతానికి వికలాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు.

***రఫీ పార్టీ బలోపేతానికి చేసిన కృషి....రఫీ*** తన రెండు దశాబ్దాలు గా కాంగ్రెస్ పార్టీ లో పలు పార్టీ కార్యక్రమాలు,వికలాంగుల సమస్యలపై బీఆర్ఎస్ ప్రభుత్వం పై పోరాటాలు నిర్వహించారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి పిసీసీ అధ్యక్షునిగా ఎన్నికైన రోజు ఆయన స్వీట్లు పంపిణి కార్యక్రమం నిర్వహించారు. మంత్రి ఉత్తమ్ ,ఎమ్మేల్యే పద్మావతి ఉత్తమ్, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ,సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలు కాంగ్రెస్ పార్టీ వికలాం గుల విభాగం ఆధ్వర్యం లో నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లో సింగరేణీ లో జరిగిన అత్యాచార ఘటన పై కళ్ళ కు గంతలు కట్టి నిరసన వ్యక్తం చేసారు. వికలాంగులను కెసిఆర్ వనపర్తి లో కించపరుస్తూ చేసిన వాఖ్యాల పై సిఎమ్ కెసిఆర్ ను అరెస్టు చేయాలని డిమాండ్ చేసారు. మానసిక వికలాంగురాలి పై ఆత్యాచారం చేసిన సర్పంచ్ శంకర్ ను ఎన్‌కౌంటర్ చేయాలని నిరసన వ్యక్తం చేసారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయం లో వికలాంగుల దినోత్సవం ప్రభుత్వం నిర్వహించాలని కోదాడ లో ధర్నా చేపట్టారు. దివ్యాంగులకు బస్‌పాస్ లు ఇవ్వాలని బస్సు డిపో ముందు ధర్నా నిర్వహించారు. వికలాంగుల కు వికలాంగుల బందు ప్రకటించాలని జల దీక్ష నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు వికలాంగుల విభాగం నుండి వరి దీక్ష లలో పాల్గొన్నారు. దీనితో పాతు ఇటీవల జరిగిన ఆసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగుల విభాగం కాంగ్రేస్ పక్షాన ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. సభ్యత్వ నమోదు లో ఆయన విశేషంగా ఇంటింటి తిరిగారు. ఎన్నికల్లో ప్రచారం లో భాగంగా డికే శివకుమార్ కోదాడ వస్తున్న సంధర్బంగా రఫీ తన చ్రక్ర వాహనానికి పార్టీ జెండా కట్టి ర్యాలీ లో పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్, ఎమేల్యే పద్మావతి టీపీసీ సీ రాష్ట్ర కార్యదర్శిసిహెచ్ లక్ష్మీ నారాయణ రెడ్డిల పిలుపు మేరకు ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం వికాలంగుల విభాగం నుండి ఆయన విశేష కృషి చేసారు. పార్టీ కోసం కృషి చేస్తున్న తనకు పార్టీ అదిష్టానం సముచిత స్థానం ఇవ్వాలని రఫీ మంత్రి, ఎమ్మేల్యేలకు వేడుకుంటున్నారు.

# "శ్రీకరా ట్రస్ట్" ఆద్వర్యంలో విద్యార్థులకు సేవ కార్యక్రమములు




భువనగిరి మేజర్‌న్యూస్ఃభువనగిరి పట్టణానికి చెందిన "శ్రీకరా ట్రస్ట్"చైర్మన్ డాక్టర్ రాధాకృష్ణమూర్తి ఆద్వర్యంలో భువనగిరి పట్టణంలోని బ్రాహ్మణవాడకు చెందిన ప్రాధమిక ప్రభుత్వ పాఠశాల విద్యార్దులకు నోట్ పుస్తకాలు,టిఫిన్ బాక్స్‌లను పంపిణీ చేయడం జరిగినది.ఈ సందర్భంగా మాటలాడుతు ఉత్తమ విద్యార్దులకు తమ ట్రస్ట్ ద్వార అన్ని రకాల సహయ సహకారలను అందిస్తామని,పాఠశాలలో కావలసిన మౌళిక వసతులను తమ ట్రస్ట్ ద్వార సమకూర్చబడుతాయని తెల్పారు.విద్యార్దులు బాగ చదువుకుని ఉన్నత స్దితికి రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమములో ట్రస్ట్ సభ్యులు బాస్కర రావు,రామకృష్ణారావు,భువనగిరి పట్టణంలోని 8వ వార్డు కౌన్సిలర్ పంగరెక్క స్వామి,రాజు,సుమన్,సాజిద్,పాఠశాల ఎచ్‌ఎం చందూలాల్, ఇస్రాత్,విజయ శ్రీ,విద్యార్ధిని విద్యార్దులు పాల్గోన్నారు.

# కార్పోరేట్ మతతత్వ విధానాల పై పోరాటాలు చేయాలి

**– తపస్ సేస్**



భువనగిరి మేజర్‌న్యూస్ఃకేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పోరేట్,కార్మిక వ్యతిరేఖ విధానాలపై కార్మికులు పోరాటాలకు సిద్దంగా ఉండాలని సిఐటియు ఆల్ ఇండియా జనరల్ సెక్రటరీ తపస్ సేస్ పిలుపునిచ్చారు.ఈనెల 16వ తేదిన దేశ వ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమాలలో కార్మికులు పాల్గోని విజయవంతం చేయాలని అన్నారు.హనుమకొండలో జరుగుతున్న సిఐటియు ఆల్ ఇండియా వర్కింగ్ కమీటి సమావేశాలకు పోతు మార్గ మద్యలో భువనగిరిలోని న్యూ వివేరా హోటల్‌కు చేరుకున్న సందర్బంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి మల్లేశం,కార్యదర్శి కల్లూరి మల్లేశం ఘన స్వాగతం పలికినారు.ఈ కార్యక్రమములో మాయ కృష్ణ,గడ్డం వెంకటేష్,వనం రాజు,యాదగిరి తదితరులు పాల్గోన్నారు.

## బేటీ బచ్చావో–బేటీ పడావో


# స్కిల్ డెవలప్మెంట్ కెరియర్ కౌన్సిలింగ్ ప్రోగ్రాం

భువనగిరి మేజర్‌న్యూస్ఃయాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలోని డిస్టిక్ ఎంప్లాయిమేంట్ ఎక్సేంజ్ మరియు జిల్లా మహిళ సాధికారత కేంద్రం వారి సంయుక్త ఆద్వర్యంలో బేటీ బచ్చావో–బేటీ పడావో బాలికలను రక్షించుదాం,బాలికలను చదివిద్దాం అనే కార్యక్రమములో భువనగిరి పట్టణంలోని ఉదిత ఒకేషనల్ ట్రైనింగ్ ఇన్సిట్యూట్‌లో శిక్షణ పొందిన మరియు పొందుతున్న యువతులకు మరియు మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ కెరియర్ కౌన్సిలింగ్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఉపాధి కల్పన అదికారి పి.సాహితి,జిల్లా మహిళ సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్టు జిల్లా హట్




ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ కత్తుల బార్గవి,జిల్లా ఎంజిఎన్‌ఎఫ్ కమల్దీప్.ఐఐఎం ఉదయపూర్,ఎంజిఎన్‌ఎఫ్ సూర్యాపేట నాగరాజు,ఐఐఎం ఉదయపూర్ మరియు ఉదిత స్వచ్చంద సేవ సంస్ద అధ్యక్షులు శ్రీమతి పాశం అలివేలు జనార్ధన్ మరియు ఉదిత ఒకేషనల్ ట్రైనింగ్ ఇన్సిట్యూట్ డైరెక్టర్ చేగురి రమణ వాసులు పాల్గోన్నారు.ఈ సందర్బంగా సాహితి మాటలాడుతు యువతులు,మహిళలు అందరు తమ యెక్క భవిష్యత్‌ను ఒక స్పష్టమైన ప్లాట్ ఫామ్‌ను ఎంచుకుని ముందుకు సాగాలని కోరారు.అలాగే ప్రతి నెల తాము నిర్వహించే జాబ్ మేళాలో పాల్గోని ఉద్యోగాలను అందిపుచ్చుకోవాలని కోరారు.భార్గవి మాటలాడుతు మహిళలందరు ప్రతి విషయంలో అందరితోటి సమానంగా ,అన్ని రంగాలలో రాణించాలని కోరారు.ఈ కార్యక్రమములో అందరికి గైడెన్స్ సంబందించిన పుస్తకాలను అందించడం జరిగినది.ఈ కార్యక్రమములో రాజశేకర్,నవనీత, విజయ,వాణి,విద్యార్దులు పాల్గోన్నారు.

# భువనగిరిలో రానున్న రోజులలో బీఆర్‌ఎస్ పార్టీకి గడ్డు పరిస్దితులే



భువనగిరి మేజర్‌న్యూస్ఃఇప్పటికే భువనగిరి మున్సిపాల్‌కు చెందిన పలువురు బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డికి టచ్‌లో ఉన్నారు.ఇటివల వలనే గతంలో కాంగ్రెస్ కౌన్సిలర్‌గా జిట్టా వేణుగోపాల్‌రెడ్డి గెలచి,బీఆర్‌ఎస్‌లోకి పోయి,తిరిగి ఎమ్మెల్యే సమక్షంలో చేరినారు.వారి బాటలోనే పలువురు కాంగ్రెస్ పార్టీవైపు చూస్తున్నారు.అందులో భాగంగా బుదవారం భువనగిరి మున్సిపాలిటికి చెందిన 34వ వార్డు కౌన్సిలర్ కోళ్ల దుర్గా భవాని భర్త గంగాధర్ బీఆర్‌ఎస్ పార్టీని వీడి ఎమ్మెల్యే కుంభం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాటలాడుతు కాంగ్రెస్ ప్రభుత్వంలో సముచిత స్దానం ఉంటుందని తెల్పారు.ఈ కార్యక్రమములో భువనగిరి మాజీ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్,కౌన్సిలర్ ఈరపాక నరసింహ పాల్గోన్నారు.

# పల్లె దవఖానాకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బాలునాయక్







దేవరకొండ, మేజర్‌న్యూస్ ః దేవరకొండ మండలం లోని తాటికల్ గ్రామపంచాయితీలో బుధవారం ఎమ్మెల్యే బాలు నాయక్ పల్లె దవఖానకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ పేదలకు వైద్యం అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయితీకి పల్లె దవఖానను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ప్రజలందరూ వైద్య సదుపాయాలను ఉపయోగించుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒకటొకటిగా అమలు చేస్తుందన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షల రూపాయల వరకు మెరుగైన వైద్య సదుపాయం అందించే విధంగా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. వైద్య సిబ్బంది ఎమ్మెల్యే బాలునాయక్ ను సత్కరించారు. అనంతరం జూలూరు ధనలక్ష్మి నారాయణ గౌడ్‌ను శాలువాతో ఎమ్మెల్యే బాలు నాయక్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జాను యాదవ్, సిపిఐ నాయకులు పల్లా వెంకట్‌రెడ్డి, దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, సర్పంచ్ జూలూరు ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్, ఎంపిటిసి జూలూరు ఉత్తరమ్మ, వార్డు మెంబర్లు ఎరుకల అశోక్ గౌడ్, పబ్బు వెంకటేష్ గౌడ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాల వితరణ



నల్లగొండ అర్బన్, మేజర్‌న్యూస్ ః మంచి పుస్తకాలు పిల్లల మనోవికాసానికి దోహదపడగలవని పాఠ శాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. వెంకటేశం అన్నారు. బుధవారం మేళ్లదుప్పలపల్లి ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన రచయితో పాధ్యాయుడు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి ఉచితంగా కథల పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ పుస్తకాలు చదవడం వల్ల పిల్లలలో నైతిక విలువలు పెంపొందించడలవని, బుచ్చిరెడ్డి రాసిన బంతిపూలు, బహుమతి వంటి అనేక పుస్తకాలతో విద్యార్థులకు ఉపయోగపడే అనేక పుస్తకాలు అందజేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి వనం లక్ష్మిపతి, తెలుగు ఉపాధ్యాయులు రాఘవాచారి, కోమటిరెడ్డి అరుణ తదితరులు పాల్గొన్నారు.

# వీధి లైట్లు దగ్గరుండి వేయిస్తున్న సర్పంచ్ రమావత ప్రియాంక





అడవిదేవులపల్లి, మేజర్‌న్యూస్ ః అడవిదేవులపల్లి మండలం ఉల్సెపాలెం గ్రామపంచాయితీ సర్పంచ్ ప్రియాంక గ్రామం లో వున్నటు వంటి సమస్యలకు సత్వర పరిష్కారం చేస్తున్నారు. అలాగే గ్రామంలో హై మాస్క్ లైట్స్, వీధి లైట్స్ దగ్గరుండి వేయించారు. త్రాగునీటి సమస్యలు లేకుండ చూడాలని పంచాయితీ కార్యదర్శికి చెప్పారు. గ్రామ ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి నర్సింహ మూర్తి, కాంగ్రెస్‌పార్టీ అడవిదేవులపల్లి మండల అధ్యక్షులు రమావత్ బాలు నాయక్, రాకేష్, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య



# ఆరు లక్షల వేలం పలికిన డిండి పశువుల సంత

## ఎమ్‌పిఓ దూదిమేట్ల వెంకటేశ్



డిండి,మేజర్‌న్యూస్; డిండి గ్రామ పంచాయితి పరిదిలో కొత్తగా ఎర్పాటు కాబోత్తున్న పశువుల సంత బుదవారం గ్రామ పంచాయితి ఆవరణలో వేటం పాట ఎహపిఓ దూదిమేట్ల వెంకటేశ్ ఆద్వర్యంలో నిర్వహించారు. 21 మంది దారవత్తు క్రింద 5 వేల రుపాయలు దాకలు చేసి వేలం పాటలో పాల్గోనాగా నకరేకల్లు కు చేందిన వెంకటేశ్ 6 లక్షల రుపాయకులకు పాట దక్కించుకున్నారు. బహిరంగ వేలంలో జర్గిన పాటలో గ్రామ ప్రముఖులు గ్రామ సర్పంచ్ మేకల సాయమ్మ కాశన్న , గ్రామ కార్యదర్శి జంగయ్య, ఎమ్‌పిటిసి వెంకటయ్య, రాదికాకృష్ణ, గ్రామ ఉపసర్పంచ్ వెంకటేశ్, సిబ్బంది, యాదగిరి, బాల్‌రాజ్, గ్రామ ప్రముఖులు గుర్రం రాములు, మేకల కాశన్న, ఎటి.కృష్ణ, బోల్లే శైలేశ్, గడ్డమీది సాయి, పోలం లక్ష్మణ్, నీరంజన్, యూ. శ్రీనివాసులు , తదితరులు పాల్గోన్నారు. వేలం పాటలో మూవవ వంతు గురువారం సాయంత్రం 5 గం॥ల లోపు చేల్లించ వలసి వుందని , లేని యెడల రెండవ పాటదారునికి అప్పగిచబడునని తెలిపారు. వేలం ఒక సం॥ర కాలం వరకు వుంటుంది. నియమ నిబందలన మేరకు నిర్వహించవలసి వుందని తెలిపారు.

## ఎమ్మేల్యే నేనావత్ బాలునాయక్‌కు

# రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలి

## బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు

## మండల పార్టి అధ్యక్షులు నల్లేవెల్లి రాజేష్ రెడ్డి





డిండి,మేజర్‌న్యూస్; రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణలో దేవరకొండ ఎమ్మేల్యే నేనావత్ బాలునాయక్‌కు దేవరకొండ అబివృద్ధి కోరకు గిరిజన కొట క్రింద మంత్రి వర్గంలో చోటు కల్పించాలని డిండి బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు దొంతినేని వెంకటేశ్వర రావు , మండల పార్టి అధ్యక్షులు నల్లవెల్లి రాజేస్ రెడ్డిలు కోరారు. వారు బుదవారం మేజర్ న్యూస్‌తో మాట్లాడుతు, దేవరకొండ ప్రాంతం గిరిజన ప్రాంతమని ఎంతో కాలంగా అభివృదికి నోచుకోలేదని, అబివృద్ధి జర్గాలంటే బాలునాయక్‌కు మంత్రి పదవి రావా లని ఈ ప్రాంత ప్రజలు ప్రజా ప్రతినిదులు, ముఖ్యంగా గిరిజన ప్రజలు కోరుతు న్నారని అన్నారు. దేవరకొండ అన్ని రంగాల్లో అభివృద్ధి విషయంలో ఎంతో కాలంగా ఎనుకబడిన సంగతిని కొత్తగా చేప్పవలస్సిన పనిలేదని పాలకులకు తెల్సునని అందు వల్ల మంత్రి పదవి బాలునాయక్‌కు వస్తుంద నే ఆశాబావం వారు వ్యక్తం చేశారు.

# సర్పంచ్‌కు ఘనంగా సన్మానం

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని వెల్లంకి గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి గ్రామ సర్పంచ్ గా ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కురెళ్ల విఠలాచార్య, ఎంపీటీసీ ఎర్రోళ్ల లక్ష్మమ్మ,ఉప సర్పంచ్ రవ్వ అనసూర్య వార్డు సభ్యులు వివిధ పార్టీల నాయకులు శాలువాతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తాను గత ఐదు సంవత్సరాల కాలంలో గ్రామాన్ని గ్రామ ప్రజల సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని, భవిష్యత్తులో కూడా గ్రామ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తాను ప్రజలకు సేవ చేస్తానని, గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు



కన్నేబోయిన రాజ లింగం, ఆవనగంటి నాగేష్, పోచబోయిన జయ లక్ష్మి, జినుక శాంతి, నకిరేకంటి ఎల్లయ్య, మండల సరిత, బొమ్మకంటి సరిత, గంట కరుణాకర్ రెడ్డి, ఎడ్ల సంజీవ రెడ్డి, గంజి భార్గవి, కరకంటి నరేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి పొలగోని యాదయ్య, కో ఆప్షన్ సభ్యులు తలారి పద్మ, తూడి మురళి, దేషబోయిన రంగయ్య, వివిధ పార్టీల నాయకులు తాల్లపెల్లి సత్తి రెడ్డి, ఇడెం శ్రీనివాస్, పాశం రామ్ రెడ్డి, ఎడ్ల కృష్ణా రెడ్డి, కర్రె రమేష్,ఎడ్ల రామచంద్ర రెడ్డి, ఎడ్ల నరేందర్ రెడ్డి, వరికుప్పల భాస్కర్, వివిధ ఆలయాల చైర్మన్ లు, వివిధ సంఘాల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పద్మశ్రీ పురస్కారంకు ఎన్నికైన డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్యకు సన్మానం

## మేడి ప్రీయదర్శిని బిఎస్పీ నియోజకవర్గం ఇన్చార్జ్



రామన్నపేట, మేజర్‌న్యూస్ : భారత ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సాహిత్య విషిష్ఠ సేవలను గుర్తించి డాక్టర్. కూరెళ్ళ విఠలాచార్యకు పద్మ శ్రీ పురస్కారం లభించిన సందర్భంగా, బుధవారం వెల్లంకి గ్రామంలో తన స్వగృహంలో బిఎస్పి ఆద్వర్యంలో, బిఎస్పీ నియోజకవర్గం ఇన్చార్జి మేడి ప్రీయాదర్శిని, డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్యను శాలువాతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా మేడి ప్రియదర్శిని మాట్లాడుతూ, తనకు మిగిలిన ఏకైక ఆస్తి ఇంటిని గ్రంథాలయంగా మార్చిన గొప్ప మనిషి కవి డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య అని అన్నారు.కూరెళ్ల అందరివాడని, ఆయన సేవలు మనందరికీ అవసరమని, ఆమె అన్నారు.పెన్షన్ డబ్బులతో మహా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి లక్షల పుస్తకాలు సేకరించిన మహెూన్నత వ్యక్తి డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య అని ఆమె కొనియాడారు.తన ఇంటినే గ్రంథాలయంగా మార్చి దేశ వ్యాప్తంగా ప్రాచుర్యం పొంది జీవితాన్నే సాహిత్యానికి అంకితమిచ్చిన డాక్టర్.కూరెళ్ళ విఠలా చార్య ఈ ప్రాంత వాసులు కావడం చాలా గర్వకారణంగా ఉందని, దేశ అత్యున్నత పురస్కారం పద్మశ్రీ లభించడం చాలా అభినందనీయమని, మేడి ప్రీయదర్శిని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఎస్పీ మండల అధ్యక్షులు మేడి సంతోష్, చిట్యాల మండల అధ్యక్షులు జోగు శేఖర్, కేతేపల్లి మండల అధ్యక్షులు ఎడ్ల విజయ్, రామన్నపేట మండల ఉపాధక్షులు గుని రాజు, ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నర్సింహా, మండల మహిళా కన్వీనర్ బందెల అనిత, కొంగరి రాజా లింగం,మేడి నవీన్, కూరెళ్ల వ్యక్తిగత సహాయకులు తాటిపాముల స్వామి పాల్గొన్నారు.

# సర్పంచ్ అంతటి పద్మ రమేష్ గౌడ్‌కు వీడ్కోలు సమావేశం సన్మానం

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని బోగారం గ్రామంలో సర్పంచ్ అంతటి పద్మ రమేష్ గౌడ్ గ్రామ ప్రజలు సన్మానించారు. ఐదు సంవత్సరాల పరిపాలనలో ప్రజలు తనకు అందరూ అండగా ఉన్నందుకు సంతోషగా ఉందని, సర్పంచ్ అంతటి పద్మ రమేష్ గౌడ్ అన్నారు.సర్పంచ్ గా ప్రతి పౌరునికి గ్రామంలో అన్ని రకాల సహాయాలు చేశానని కొన్ని పనులు మిగిలి ఉన్నాయని అన్నారు. గ్రామానికి మంచి పనులు చేశామని ఏ పని ఉన్న అందుబాటులో ఉంటామని అన్నారు ప్రతి ఒక్కరికి, సర్పంచ్ అంతటి పద్మ రమేష్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో ఎంపీటీసీ గోగు పద్మ సత్య యాదవ్. ఉప సర్పంచ్ జేల్లా శ్రీనివాస్, వార్డు మెంబర్లు భోగ నరసింహ .గోగు వెంకటరమణ. గోగు కలమ్మ గుంజే గణేష్ కునూరు విజయ. మేడి వినోద చెరుకు పావని గుర్రం నీరజ రాపోలు లక్ష్మీనారా యణ కో ఆప్షన్ సభ్యులు కడారి మల్లేశం గోగు యాదయ్య గ్రామ పెద్దలు బద్దుల రమేష్ యాదవ్ అంతటి మల్లేశం గౌడ్ కోడి పాండు నాద్ కునూరు శ్రీనివాస్ గౌడ్ కందగట్ల శ్రీనివాస్ మేడి రామలింగం పబ్బు ధనుంజయ మధ్యపూరి పద్మయ్య బొడ్డుపల్లి రాజు గుర్రం ముత్తయ్య నేరటి సురేష్ పంజాల నరేష్ గౌడ్ చలమల్ల నరసింహారెడ్డి మేడి కృష్ణ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణంలో నాణ్యతలు పాటించాలి సిపిఎం



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట పట్టణ కేంద్రంలో జరుగుతున్న రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించడంలేదని, సిపియం జిల్లా కమిటి సభ్యులు జల్లెల పెంటయ్య అన్నారు.సిపియం ఆద్వర్యంలో రోడ్డు నిర్మాణం డివైడర్ ను పరిశీలన చేసి మాట్లాడుతూ డివైడర్ వర్క్ లో నాణ్యతా ప్రమానాలు పాటించకుండా నాస్తిరకంగా కడుతున్నారన్నారని. ఆర్ అండ్ బి అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా తక్కువ పరిమాణంలో సిమేంటు వాడటం మూలంగా పెలుసుబారి పోతుందన్నారని, బయటికి పూత లాగా సిమెంటు పూసి కనబడకుండా చేస్తున్నారన్నారని. ఆయన అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద డైవర్షన్ ఇస్తే పాఠశాలల బస్సులకు,కొమ్మాయిగూడం దారి వైపు వెల్లే వాహనాలకు ఉపయోగపడుతుందని, వెంటనే అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి నాస్థిరకమైన పనులమీద చర్య తీసుకోవాలని లేని పక్షంలో సిపియం ఆద్వర్యంలో ఆందోళన చేస్తామని, జెల్లెల పెంటయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహచారి,గాదె నరేందర్ నాయకులు గొరిగె సోములు,నీల అయిలయ్య,సింగిల్ విండో డైరెక్టర్ పాషం రాంరెడ్డి,మునికుంట్ల లెనిన్,పిట్టల శ్రీనివాస్,ఎర్ర రవిందర్,నాగయ్య,రాసాల రమేష్ ,శానగొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్‌కు ఆర్థిక సహాయం అందజేత

రూ.10వేలు అందజేసిన వ్యాపార వేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్...

రామన్నపేట, మేజర్‌న్యూస్ :మండలలోని ప్రముఖ జర్నలిస్ట్ ఎటెల్లి శ్రీనివాస్ ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదం జరిగి కాలు విరిగి నల్లగొండ జిల్లా కేంద్రంలోనీ నవ్య హాస్పిటల్ లో సర్జరీ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న, జర్నలిస్ట్ ను మండలంలోని ప్రముఖ వ్యాపార వేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ బుధవారం వారిని పరామర్శించి, ఆరోగ్య బాగోగులు తెలుసుకొని, రూ.10వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసారు. ఈ కార్యక్రమంలో జెల్ల శ్రీనివాస్, ఎండీ మోహిన్, గోగు మధు, బైకాని నరేష్, గోగు సతీష్, కునూరు రాజు పాల్గొన్నారు.



# గాంధీజీ పాఠశాలలో 44వ వార్షికోత్సవ వేడుకలు

## ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి






చండూర్, మేజర్‌న్యూస్ : విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల నృత్య ప్రదర్శనలు వీక్షకులను బాగా ఆకర్షించాయి. వినూత్న పద్ధతిలో జరిగిన ఈ సాంస్కృతిక కార్యక్రమాలు ముఖ్య ఆకర్షణగా నిలిచాయి. జబర్దస్త్ ఫేమ్ గడ్డం నవీన్, శాంత కుమార్, వినోదులచే కామెడీ షో చూపరులను ఎంతగానో ఆకట్టుకొని కనువిందు చేసిన అనంతరం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్వాగతాన్ని పురస్కరించు కొని సాంప్రదాయ పద్ధతిలో పూర్ణకుంభ వేద ఆశీర్వచనాలతో స్వాగతం పలికిన తీరు అంద ర్నీ ఆకట్టుకునేలా చేసింది. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. గాంధీజీ విద్యా సంస్థల ప్రతిభను గుర్తించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ పాఠశాలలో విలువలతో కూడిన విద్యాభ్యాసం అందించుటతో పాటు విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి కావలసిన అన్ని రంగాలలో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారని అందుకు కృషి చేస్తున్న అధ్యాపకుల్ని, సిబ్బందిని అభినందించారు. గ్రామీణ ప్రాంతంలో నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్యను మధ్య తరగతి విద్యార్థులకు తక్కువ ఖర్చుతో అందిస్తున్న గాంధీజీ పాఠశాల కరస్పాండెంట్ కోడి శ్రీనివాసులును ఎమ్మెల్యే ప్రముఖంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వేలాదిగా పాల్గొన్న తల్లిదండ్రులు, పురజనులు, అతిథిలతో పాఠశాల ప్రాంగణం జన సంద్రంను తలపించింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి. భిక్షపతి, డాక్టర్ గున్న రాజనేందర్ రెడ్డి, కందాల పాపిరెడ్డి, యానాల ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ కొర్రపాటి సుధాకర్, సిహెచ్ వెంకటఫణి, కొల్లు దామోదర్ రెడ్డి, ఏ. రవీందర్ రెడ్డి, భుఖ్య యాకోబ్ నాయక్, ఏలకట్ట గురువారావు, అత్తి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వామి అమ్మవారి జోడు సేవ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో బుధవారం సుప్రభాతంతో కైంకర్యాలు మొదలై శయనోత్సవముతో ముగిశాయి. ఉదయం బాలభోగం స్వామి వారి అభిషేకము చేశారు. ఉదయం ఏడు గంటలకు దర్శనాలు ప్రారంభమై నాయి. ఉదయం నారసింహ హెూమం, నిత్య కళ్యాణం ప్రధానాలయంలో నిర్వహించారు. అనంతరం 12 గంటలకు స్వామివారి నివేదన అనగా ఆరగింపు అనంతరం దర్శనాలు ప్రారంభం సాయంత్రం వేళ స్వామి అమ్మవారి జోడు సేవ రాత్రి 7 గంటల 30 నిమిషములకు స్వామివారి అమ్మవారికి సహస్రనామార్చన రాత్రి 8:15 నిమిషములకు దర్శనాలు ప్రారంభం రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన రాత్రి 9 గంటల 45 నిమిషములకు ద్వారబంధన. బుధవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం. 15,65,336.

# సీఐని కలిసిన కాంగ్రెస్ నేతలు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట,రూరల్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన వేణుగోపాల్ ను బుధవారం పీఏసీఎస్ డైరెక్టర్ యేమాల ఎలేందర్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండీ యాకుబ్ తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. కళ్లెం జహంగీర్ గౌడ్, హరి, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ పార్క్ స్థలాన్ని పరిరక్షించాలని మున్సిపల్ చైర్మన్‌కి వినతి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ పురపాలక కేంద్రం నడిబొడ్డున, జాతీయ రహదారికి దగ్గరలో ఉన్న గాంధీ పార్క్ ఆక్రమణకు గురికాకుండా పరిరక్షించాలని భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ నాయకులు, బిజెపి మున్సిపల్ అధ్యక్షులు ఉడుగు వెంకటేశం గౌడ్, శివాజీ యూత్ అధ్యక్షులు గుజ్జుల సురేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో బుధవారం చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజును కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చౌటుప్పల్ పట్టణంలోని గాంధీ పార్క్ ఒక ఎకరం నాలుగు గుంటల విస్తీర్ణం కలిగి ఉన్నదని కానీ నేడు అది ప్రైవేట్ వాహనాలకు అనధికారికంగా అడ్డగా మిగిలిపోయిందని తెలిపారు. అదేవిధంగా డ్రైనేజీ పాత పద్ధతిలో కాకుండా ఆరు నుండి ఏడు ఫీట్ల వరకు రోడ్డు నుండి లోపలికి జరిపి నిర్మాణం జరిపి కట్టే ప్రయత్నం జరుగుతున్నదని అన్నారు. ఈ విధంగా ఆరు నుండి ఏడు ఫీట్ల వరకు లోపలికి జరిగి మోరి నిర్మాణం చేస్తే గాంధీ పార్కు స్థలం ఖచ్చితంగా అన్యాక్రాంతం అయ్యే ప్రమాదం ఉందని వినతిపత్రంలో తెలియజేశారు. గాంధీ పార్కు స్థలం ఎప్పటినుండో ప్రజలకు, ప్రభుత్వానికి ఉపయోగపడే స్థలం కాబట్టి ఇప్పుడు అది ఆక్రమణకు గురి అయ్యే ప్రమాదం ఉన్నదని, ఇప్పటికే ఇట్టి భూమిని కొంతమంది కబ్జాదారులు కబ్జా చేసినట్లుగా తెలుస్తుందని అన్నారు. కాబట్టి మున్సిపల్ ప్రజల అవసరాల కోసం పాత హద్దులలో మోరి ని నిర్మించాలని, గాంధీ పార్క్ ను సుందరీకరణగా తయారు చేయటంతోపాటు గాంధీ కాంస్య విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయాలని వినతిపత్రం ద్వారా మున్సిపల్ చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు, గుజ్జుల సురేందర్ రెడ్డి, ఉబ్బు బుచ్చయ్య, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ఉడుగు యాదయ్య, ఎల్లంకి పండు గౌడ్, రాజపేట అశోక్ గౌడ్, కాసుల వెంకటేశం గౌడ్, బడుగు కృష్ణ, పల్చం శ్రీనివాస్ ముదిరాజ్, తూర్పునూరి రవి గౌడ్, ఉడుగు శ్రీశైలం, కొక్కు శ్రీధర్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించిన సర్పంచ్




చౌటుప్పల్, మేజర్ న్యూస్: ఐదు సంవత్సరాల పదవీకాలంలో పార్టీలకతీతంగా జైకేసారం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని గ్రామ సర్పంచ్ కొరపూరి సైదులు అన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రం జైకేసారం గ్రామంలో గ్రామ సర్పంచ్ల పదవీకాలం పూర్తి అయినందున పాలకవర్గాన్ని, వార్డ్ మెంబర్లను గ్రామ సర్పంచ్ కోరపూరి సైదులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదేళ్ల పదవీ కాలంలో తన శ్రాయశక్తుల గ్రామాన్ని అందరి సహకారంతో అభివృద్ధి చేశానని అన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉం టూ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చి తీద్దామని,గ్రామంలో వార్డు మెంబర్ల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధిలో ముందు ఉంచామని అన్నారు. వీడ్కోలు సమావేశంలో పాలకవర్గ సభ్యులందరినీ సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. ఈ వీడ్కోలు సమావేశంలో గ్రామ ఎంపీటీసీ మందుల శ్రీశైలం, ఉపసర్పంచ్ బండి మీది యమునా యాదగిరి, వార్డు సభ్యులు మాధగోని శేఖర్, పల్లె మధు కృష్ణ ,పల్లె శ్రీకాంత్, శారదభిక్షమాచారి, నక్క లక్ష్మయ్య, జిండ్రు సంతోష్ రెడ్డి, నిమ్మల నీలిమ, లింగాల స్వామి, గంగాదేవి మల్లేష్, కాసుల బాధానరసింహ, నీలా శేఖర్, బోధాస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల మార్కెట్ యార్డ్ షెడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే



చౌటుప్పల్, మేజర్ న్యూస్:చౌటుప్పల పట్టణ కేంద్రంలోని వలిగొండరోడ్డు భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా 50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గొర్రెల మార్కెట్ యార్డ్ షెడ్డును మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యేకు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, ఎంపీపీ తాడూరు వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు సుర్వి నరసింహ, పబ్బు రాజు గౌడ్, మోగుదాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్టియూ డైరీల అందజేత



చిట్యాల, మేజర్‌న్యూస్ : మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ని,పిఆర్టియు మండల అధ్యక్షులు కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోలి స్లీవమ్మలు మర్యాదపూర్వకంగా కలిసి పిఆర్టియు డైరీని అందజేయడం జరిగింది. అనంతరం చిట్యాల జడ్పీ హైస్కూల్ హెచ్ ఎం కొసనం కరుణాకర్ రెడ్డిని కలిసి డైరీ ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంబటి సత్తయ్య, మిద్దెల శ్రీధర్, యానాల ప్రతాపరెడ్డి, రవీందర్, సైదులు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ-ప్రైవేట్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు డ్రామా-మోనో యాక్షన్ కాంపిటీషన్-ఆర్.రోహిణి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నేషనల్ గ్రీన్ కోర్ప్స్ తెలంగాణ ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ సమన్వయంతో ప్రభుత్వ,ప్రైవేట్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు డ్రామా,మోనో యాక్షన్ కాంపిటీషన్ నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి ఓ ప్రకటనలో తెలిపారు. జనవరి,29వ తేదిన సిస్టర్ నివేదిత స్కూల్ అమీర్‌పేట్ మండలంలో జిల్లా విద్యాశాఖాధికారిని ఆదేశాలమేరకు జిల్లా సైన్స్ అధికారి సి. ధర్మేందర్‌రావు,స్టేట్ ప్రాజెక్టు ఆఫీసర్ టి. రాధికాలు నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. సిస్టర్ నివేదిత స్కూల్ అమీర్‌పేట్ మండలం ప్రిన్సిపాల్ లలితకుమారి తనవంతు స్కూల్‌లో కాంపిటీషన నిర్వహించేందుకు తగిన సహకారం అందించారన్నారు. డ్రామా అంశంపై సింగిల యూజ్ ప్లాస్టిక్‌వల్ల కలిగే అనర్థాలు,వాటికి ప్రత్యామ్నాయ మార్గాలపై 25స్కూల్‌నుంచి విద్యార్థులు,గైడ్ టీచర్లతో డ్రామా,మోనో యాక్షన్ కాంపిటీషన్‌లో పాల్గొన్నారు. మొదటి స్థానంలో భారతీయ విద్యా భవన్ విద్యార్థులు నిలిచారు. రెండో స్థానంలో జ్ఞాన భారతి మోడల్ స్కూల్ విద్యార్థులు,మూడో స్థానంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆజంపురా విద్యార్థులు నిలిచారు. మోనో యాక్షన్ కాంపిటీషన్‌లో మొదటి స్థానం లిటిల్ ఫ్లవర్ టెంపుల్ అల్వాల్ స్కూల్ విద్యార్థి ఎం.గణేష్,రెండో స్థానంలో నృపతుంగ హైస్కూల్ విద్యార్థి సిద్దేశ్,మూడో స్థానంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల మలక్‌పేట్ విద్యార్థిని అపర్ణలు నిలిచారు. విజేతలకు జిల్లా సైన్స్ అధికారి సి. ధర్మేందర్ రావు,స్టేట్ ప్రాజెక్టు ఆఫీసర రాధిక, సిస్టర్ నివేదిత డైరెక్టర్ హరప్రసాద్‌లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విజేతలకు సర్టిఫికేట్‌తోపాటు నగదు బహుమతినికూడ అందజేశారు.

## బ్యాంకులద్వారా రుణాలు ఇప్పిస్తానంటూ అమాయకులను నిండా ముంగిన ఘరానా మహిళా నిందితురాలి అరెస్టు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఅమాయకులకు కమీషన్ పద్ధతిలో బ్యాంకులద్వారా రుణాలు ఇప్పిస్తానంటూ వారివద్దనుంచి అందినంత దండుకుని తప్పించుకుని తిరుగుతున్న ఓ ఘరానా మహిళా నిందితురాలిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. ఈకేసుకు సంబంధించిన పూర్తి వివరాలను సి.సి.ఎస్. డి.డి. జాయింట్ సి.పి. ఏ.వి. రంగనాథ్ తెలిపిన వివరాల ప్రకారం.....శృతి మయూర్ బాఫ్నా అనే మహిళా నిందితురాలు అమాయకుల బ్యాంకు ఖాతాల కొనుగోలు విషయంలో కమీషన్ పద్ధతిలో మధ్యవర్తులద్వారా బ్యాంకు లావాదేవీలను నడిపేందుకు ప్రత్యేకంగా టెనెక్స్ ఇన్‌వెస్ట్‌మెంట్ అండ్ ట్రేడింగ్ ఫర్ స్టాక్ మార్కెట్ అండ్ క్రిప్‌టూ మార్కెట్ ట్రేడింగ్ పేరిట సంస్థను ప్రారంభించింది. ఇదిలా ఉండగా పద్మారావునగర్‌కు చెందిన ఓ బాధితుడిని ఈ నిందితురాలు నిండా మోసగించడంతో,జరిగిన మోసం గురించి సి.సి.ఎస్. పోలీసులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును అందుకున్న సి.సి.ఎస్. పోలీసులు నిందితురాలి కదలికలపై పూర్తి దృష్టిని కేంద్రీకరించి, ఏట్టకేలకు నిందితురాలిని అరెస్టు చేయడం జరిగిందని జాయింట్ సి.పి. రంగనాథ్ తెలిపారు. ఈ నిందితురాలిమీద రాష్ట్ర వ్యాప్తంగా 25 చీటింగ్ కేసులు నమోదు అయినట్లు ఆయన చెప్పారు. ఈ కేసును డి.సి.పి. డి. కవిత, సి.సి.ఎస్. ఏ.సి.పి. ఆర్.జి. శివమారుతి,ఇన్‌స్పెక్టర్ ఎస్. నరేష్, ఎస్.ఐ. ఏ.శైలేంద్ర, హెచ్.సి.లు,వేంకటేష్, మహ్మద్ ఫెరోజ్,పి.సి.లు రఘు,ఎస్.రవి తదితరులు పాల్గొన్నారు.

## యూసఫ్ గూడలో ఘనంగా గద్దర్ జయంతి వేడుకలు

**స్నేహితుడి జయంతికి 4000 మంది విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేసిన రమేష్ యాదవ్**





జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: గద్దర్ పేరు తెలియని వారు తెలుగు రాష్ట్రాలలో వుండరు. విప్లవకారుడిగా, చైతన్య గీతాలతో ప్రజలను ఊర్రూతలాడించిన వ్యక్తి. భౌతికంగా గద్దర్ మన మధ్య లేకపోయినా గద్దర్ స్నేహితులు, అభిమానులు మర్చిపోలేరు.గద్దర్ కి చిన్న శ్రీశైలం యాదవ్ కుటుంబం తో మంచి స్నేహ సంబంధాలు కలిగివుంది. చిన్న శ్రీశైలం యాదవ్ సోదరుడు రమేష్ యాదవ్ కి గద్దర్ మంచి స్నేహితుడు కావడం గద్దర్ జయంతి ని పురస్కరించుకుని జుబ్లీహిల్స్ నియోజకవర్గం లో యూసఫ్ గూడ లో పలు ప్రాంతాల్లో బీసీ నాయకులు చిన్న శ్రీశైలం యాదవ్, పోచమ్మ ఆలయ కక్మిటీ చైర్మన్ రమేష్ యాదవ్, కంటెస్టెడ్ ఎంఎల్ఏ నవీన్ యాదవ్, చిత్రపురి సొసైటీ ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్ యాదవ్(వెంకట్ యాదవ్) ఆద్వర్యం లో 4000 మంది విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. గద్దర్ చనిపోయిన ఆయన పేరుమీద కార్యక్రమాలు చెయ్యడం పై పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గద్దర్ తో తనకు ఉన్న భౌందాన్ని రమేష్ యాదవ్ గుర్తు చేసుకున్నారు. కార్యక్రమం లో సత్యం యాదవ్, చక్రి, మహేష్ యాదవ్, శివ, కాశీ తదితరులు పాల్గొన్నారు.

## శాంటా మారియా విద్యార్థుల ప్రాజెక్టులకు ప్రశంసలు - ఐఎస్‌పీ చేంజ్ మేకర్స్ ప్రోగ్రామ్‌లో గ్రాంట్లు




హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఇంటర్నేషనల్ స్కూల్స్ పార్టనర్‌షిప్ (ఐ ఎస్ పీ) చేంజ్‌మేకర్స్ ప్రోగ్రామ్‌లో శాంటా మారియా ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థుల ప్రాజెక్టులు ఉత్తమంగా నిలిచాయి. వీరు సమర్పించిన 'మర్యాదపూర్వక సంభాషణల క్రూసేడ్' 'ఈట్‌వైజ్' ప్రాజెక్టులు గ్రాంట్లు కూడా పొందాయి. ఇంటర్నేషనల్ స్కూల్స్ పార్టనర్‌షిప్ చేంజ్‌మేకర్స్ ప్రోగ్రామ్ అనేది సామాజిక ప్రభావం చూపే కార్యక్రమాలకు అవసరమైన సాధనాలు, పద్ధతులను విద్యార్థులకు ఇస్తుంది. దీంతో విద్యార్థులు సమాజంలోని ఆందోళనలను పరిష్కరించవచ్చు. ఇవి భవిష్యత్తును రూపొందించడంలో కీలకపాత్ర పోషిస్తాయి.

ఈ ప్రాజెక్టులో మొదటిది 'మర్యాదపూర్వక సంభాషణల క్రూసేడ్' అనే ప్రాజెక్టు. ఇది సురక్షితమైన, గౌరవప్రదమైన ఆన్‌లైన్ వాతావరణాన్ని పెంపొందించడం లక్ష్యంగా చేసుకుంది. అనుచిత భాషను ఎదుర్కోవడం, సానుకూల మౌఖిక ప్రవర్తనను ప్రోత్సహించడం దీని ఉద్దేశం. ప్రవర్తనా నియమావళిని ఏర్పాటు చేయడం, ఆన్‌లైన్ గైడ్‌లు, వెబ్‌నార్లు వంటి విద్యాపరమైన విషయాలను రూపొందించడం, ఏఐ ఆధారిత కంటెంట్ ఫిల్టర్‌లను అమలు చేయడం, అభ్యంతరకరమైన కంటెంట్ కు రిపోర్టింగ్ మెకానిజమ్‌ను అభివృద్ధి చేయడం ద్వారా దీనిని సాధించాలని ఆలోచిస్తుంది. ఈ ప్లాట్‌ఫారమ్‌లలో ఆన్‌లైన్ కమ్యూనికేషన్ ప్రాముఖ్యతపై అవగాహన పెంచే ప్రచారం కూడా ఉంది. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు, డిజిటల్ హక్కుల సంస్థల సహకారంతో ఫౌల్ లాంగ్వేజ్ వినియోగాన్ని అరికట్టడం, ప్రతికూల ప్రభావంపై మరింత అవగాహన కలిగేలా ప్రజలను సంసిద్ధత చేయడం, ఆలోచనాత్మకంగా విధానాలపై ఈ ప్రాజెక్ట్ పని చేస్తుంది. ఈ ప్రాజెక్టులో రెండోది ప్రాథమిక పాఠశాల విద్యార్థులు సమర్పించిన ఈట్‌వైజ్'. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఆహార పద్ధతుల్లో సానుకూల పరివర్తనను తెప్పించడమే లక్ష్యం. అనారోగ్యకరమైన ఆహారం తాలుకా ప్రభావాన్ని చూపించడమే ప్రధాన ఉద్దేశం. ఇది పిల్లలలో ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిస్తుంది. ఈ ప్రాజెక్టు అమలులో వయస్సు - తగిన ప్రశ్నపత్రాలు, పోషకాహారంపై ప్రదర్శనలు తదితర ఉంటాయి. కళలపై పోటీలు, రెసిపీని బుక్‌లెట్ల ద్వారా పంచి అవగాహన కల్పించనున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా పాఠశాలలో ఉత్తమ అభ్యాసాలను పంచుకోవడం, ఇంటర్-హౌస్ పోటీల ద్వారా ఆరోగ్యకరమైన పోటీ, జవాబుదారీతనం పెంపొందించడం ఉన్నాయి. ఆర్గానో ఈటీ భాగస్వామ్యంతో సేంద్రీయ ఉత్పత్తుల కోసం పాఠశాలలో కిచెన్ గార్డెన్ రూపొందించడం కూడా ఉంది. ఉత్తమ ఆహారాన్ని ఎంపిక చేసుకోవడం ముఖ్యమైనది. ఆరోగ్యకర జీవనశైలితో వ్యాధులను నివారించాలి. ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాలి. బాధ్యత, తాదాత్మ్యం, అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్ తరాన్ని ప్రోత్సహించాలి.

ఈ సందర్భంగా శాంటా మారియా విద్యార్థి వనికా మాట్లాడుతూ ఐ ఎస్ పీ చేంజ్‌మేకర్స్‌లో భాగస్వామిగా ఉండటం గర్వంగా ఉందన్నారు. ఈట్‌వైజ్ ప్రాజెక్ట్ తో ప్రతి భోజనంలోనూ మార్పు తాలుకా అద్భుతమైన శక్తిని స్వీకరించానన్నారు. ఇది తినడం గురించి మాత్రమే చెప్పదని, మార్పును ఎంచుకోవడంతోనే ఆరోగ్యకరమైన దిశలో అడుగులు పడతాయని చెప్పారు.

ఈ సందర్భంగా శాంటా మారియా ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ రుచిరా ఘోష్ మాట్లాడుతూ మా విద్యార్థులు సానుకూల మార్పునకు రూపశిల్పులుగా మారుతున్నారని తెలిపారు. చిన్న చిన్న చర్యలు కూడా మంచి ప్రభావం చూపిస్తాయని చెప్పారు. ఈట్‌వైజ్, మర్యాదపూర్వక ప్రాజెక్టులు మా సమిష్టి ప్రయత్నాలకు ఉదాహరణగా నిలుస్తాయని తెలిపారు. వీటి ద్వారా మా విద్యార్థులు మార్పును స్వీకరించడంతో పాటు ఆరోగ్యకరమైన, గౌరవప్రదమైన, స్థిరమైన భవిష్యత్తు కోసం ఉత్ప్రేరకాలుగా మారుతున్నారని పేర్కొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులలో జాప్యం లేకుండా త్వరగా పూర్తి చేయాలి : కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ





దుందిగల్, మేజర్ న్యూస్ : సిసి రోడ్డు నిర్మాణ పనులలో జాప్యం లేకుండా త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ దుండిగల్ లోని 2వ వార్డు శ్రీ సాయి సంకల్ప కాలనీలో రూ.12 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను వైస్ చైర్మన్ పద్మారావు, స్థానిక కౌన్సిలర్లు జక్కుల క్రిష్ణ యాదవ్, గోపాల్ రెడ్డి, ఆనంద్ కుమార్ తో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి ఎల్లవేలలా కృషి చేస్తానన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పని చేస్తానాని అన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక కమీషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ, పాక్స్ వైస్ చైర్మన్ నల్తురి క్రిష్ణ, మాజీ సర్పంచ్ కావలి గణేష్, కాలనీ ప్రెసిడెంట్ ఎల్లయ్య, నాయకులు ఈ.శ్రీనివాస్, మల్లేష్, దొంతి మహేష్, ఉప్పరి క్రిష్ణ, డి.వీరాస్వామి, ఆకుల భాస్కర్, కుమార్, స్థానిక నాయకులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయం : కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ



దుందిగల్ మేజర్ న్యూస్ : ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పేర్కొన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ మల్లంపేట్ లోని 23వ వార్డులో రూ. 42 లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, రూ. 25 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను వైస్ చైర్మన్ పద్మారావు, స్థానిక కౌన్సిలర్ మాదాస్ వెంకటేష్ తో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలను కల్పించి, స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తున్నామని అన్నారు. అనంతరం వార్డులోని ప్రజా సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక కమీషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ, సీనియర్ నాయకులు శామీర్ పేట హనుమంత్ రావు, నిజాంపేట్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరయ ప్రసాద్, దుందిగల్ మునిసిపల్ బీఆర్ఎస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ శామీర్ పేట రంగయ్య, మాజీ ఉప సర్పంచ్ రాఘవేందర్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు పురుషోత్తం, బాలకృష్ణ, స్థానిక నాయకులు మాదాస్ నర్సింగ్ రావు, మాదాస్ ఆదిత్య, నాయకులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ భారత్ బంద్ సమ్మె కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి: టిఎన్టీయుసి

### - వాల్ పోస్టర్లను,కరపత్రాలను విడుదల చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు బక్కిని నరసింహులు





హైదరాబాద్ ,మేజర్ న్యూస్ ప్రతినిధి : ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ భారత్ బంద్ సమ్మె కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ తెలుగుదేశం పార్టీ అనుబంధ కార్మిక సంఘం అయిన, టిఎన్టీయుసి పిలుపునిచ్చింది. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో...టిఎన్టీయుసి ముఖ్య నాయకుల సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు ఎంకే బోసు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు గా తెలుగుదేశం పార్టీ జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు బక్కిని నరసింహులు,రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి రాజునాయక్ హాజరయ్యారు. కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక నిర్ణయించారు. అలాగే సంబంధిత వాల్ పోస్టర్లను కరపత్రాలను బక్కిని నరసింహులు విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాన్ని ఖండిస్తూ ..ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాపిత కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ ను నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు బక్కిని నరసింహులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో వివి రత్నాకర్ రావు,ఏ.బి ఆర్ మోహన్ రావు, ప్రసాద్ ముక్కాల (బాబాయ్), వై.జగదీష్,కె.రాంబాబు,పుణ్యకోటి శాస్త్రి, రాఘువులు, బిఆర్ సుబ్రహ్మణ్య రావు, బివి సుబ్బారావు, కే.కనక రత్నం,డి.రాములు,కే.శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాహిత్య సృజనలో మేటి సుతారపు వెంకటనారాయణ



'ఆనందలహరి' గేయాల సంకలనాన్ని సుతారపు వెంకటనారాయణ రచించారు.దీనిలో 67 గేయాలున్నాయి(91పేజీలు). బాలల కోసం రాసిన కవిత్వం ఇది.బడి అంటే బంగారు బాట అని సహజీవనం, క్రమశిక్షణతో సామజిక అవగాహన పెంచుకోవాలని కవి సూచిస్తున్నాడు (పే29). మబ్బుల లోన దాగి మనసును మురిపించే వాన పై కవి బాలలకు వివరించాడు(పే40).చిట్టిపాపలు ఇంటికి అందం అంటూ అందాలను వివరించాడు కవి(పే51).కాకతీయ శిల్పకళ,సర్వాయి పాపన్న సాహసం ను స్ఫూర్తిగా భువనగిరిని వివరించారు(పే61).మన జెండా సహజీవనాన్ని బోధిస్తుందని సుతారపు పేర్కొన్నారు(పే71)..సూర్యాపేట జాజిరెడ్డిగూడెం కవి స్వస్థలం.నేడు నగరంలో వారాసిగూడలో ఉంటున్నారు.ప్రభుత్వ ఉపాధ్యాయునిగా నల్గొండజిల్లాలో పనిచేస్తున్నారు.మనసు లిపి,కరోనా కదలికలు,అక్షరలహరి,ఆనందలహరి -వీరి కలం నుండి జాలువారిన సాహిత్యపుస్తకాలు. సహృదయుడు సుతారపు సాహిత్యంలో తనదైన ముద్రవేస్తూ ముందుకు సాగుతున్నారు! -ముషీరాబాద్,మేజర్‌న్యూస్

## తెలంగాణ చేనేతను పరిరక్షించండి

### మంత్రి తుమ్మలను కోరిన దాసు సురేష్



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఇటీవల పోచంపల్లిలో ఎన్ఫోర్స్మెంట్ అధికారులు స్థానిక దుఃఖానదారులపై జరిపిన దాడులను బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు దృష్టికి తీసుకెళ్లారు. మోసపూరిత ప్రకటనలతో వందలకోట్ల రూపాయల నకిలీ చేనేత వస్త్రాల వ్యాపారాలు చేసే కార్పోరేట్ సంస్థలను వదిలేసి చిన్న చిన్న దుఖానాలు నిర్వహించే వ్యాపారస్తులపై అధికారులు విరుచుకుపడటం తగదన్నారు. కార్పోరేట్ సంస్థలతో పోటీని తట్టుకోలేక గడచిన 9 ఏళ్లలో మృాఎత్యువాత పడ్డ 350 మంది చేనేత కుటుంబాలను ప్రభుత్వం పదిలక్షల ఎక్స్రేషియా, సొంత ఇంటిని ఇప్పించి అండగా నిలవాలన్నారు.. తెలంగాణలో చేనేత సిల్క్ వస్త్రాలకు విధిగా సిల్క్ మార్క్ హ్యాండ్లూమ్ మార్క్ వినియోగించేలా అధికారులను ఆదేశించాలన్నారు.. వినియోగదారులకు చేనేతపై నమ్మకం కలిగేలా ప్రతీజిల్లాలో తెలంగాణ చేనేత దుఖానాలను ఏర్పాటుచేయాలన్నారు. త్వరలోనే నల్గొండ వరంగల్ కరీంనగర్ మహబూబ్ నగర్ జిల్లాల మంత్రులతో సమీక్ష నిర్వహిస్తామని మంత్రి తుమ్మల దాసు సురేష్ కు హామీ ఇచ్చారు.

## యువతి అదృశ్యం

జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి31): యువతి అదృశ్యమైన సంఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచే సుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం, ఎర్రకుంట, జమ్ జమ్ కాలనీకి చెందిన మహమ్మద్ జబ్బార్ కు ఐదుగురు కుమార్తెలు,ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈనెల 30న సుమారు 5:గంటల సమయంలో తన మూడవ కుమార్తె సాదియా తబస్సుమ్ 21 సంవత్సరాలు. ఇంటిలో ఎవరికి సమాచారం ఇవ్వకుండా ఇంటి నుండి వెళ్ళిపోయింది. ఆమె గురించి కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాలలో బంధువులలో వెతికిన ఫలించలేదు.అయితే మంగళవారం ఉదయం తన కూతుర్ని ఏదో ఒక పని విషయంలో మందలించినందుకే ఇంటి నుండి వెళ్లిపోయి ఉండవచ్చని కుటుంబ సభ్యుల అనుమానం. కావున తగు చర్యలు తీసుకోవాలని బాలాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మండల పశువైద్య కేంద్రాన్ని ఏడి కృష్ణయ్య ఆకస్మిక తనిఖీ

కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 31): కందుకూరు మండలంలో కందుకూరు గ్రామ పశువైద్య కేంద్రాన్ని బుధవారం పశు సంవర్ధక శాఖ ఏడి డాక్టర్ కృష్ణయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. పాడి పశువులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకుకుని, పశువులకు మెరుగైన సేవాలను అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో పశువైద్య అధికారులు డాక్టర్ రేవతి, డాక్టర్ షాహిన్, డాక్టర్ సంధ్యారాణి, సిబ్బంది వసంత , సామయ్య, జంగయ్య, రమేష్, మాధవి, కదిర్,అప్సర్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## బల్దియా సర్కిల్-12 టౌన్ ప్లానింగ్ ఆధ్వర్యంలో మాసబ్‌ట్యాంక్

### -ఏ.సి.గార్డ్స్ ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాల కూల్చివేత



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃబల్దియా నియమ నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమంగా మూడునుంచి ఐదు అంతస్థులమేరకు అక్రమంగా నిర్మాణాలను చేపట్టిన అధునీక భవనాలను బుధవారం మెహిదీపట్నం సర్కిల్-12 టౌన్ ప్లానింగ్ ఏ.సి.పి.కృష్ణామూర్తి ఆధ్వర్యంలో మాసబ్‌ట్యాంక్,ఏ.సి. గార్డ్స్ ప్రాంతాల్లో సర్కిల్ టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ నర్సింగ్‌రావు నేతృత్వంలో అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా జె.సి.బి.తో పలు గోడలకు తూట్లు పొడవమేగాక, గదులనుకూడ కూల్చివేశారు. ఈ కూల్చివేత కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ తరపున మోహన్‌కుమార్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన గాయని రుక్మిణి..

ముషీరాబాద్ / మేజర్ న్యూస్‌రుక్మిణి మ్యూజికల్ ఈవెంట్స్ గానామృాఎతం సీజన్ 5 కార్యక్రమంగా 12గంటలు నాన్ స్టాప్ గా పాటలు పాడారుగాయని రుక్మిణి.తోటి గాయనీ గాయకులతో కలసి ఆమె మధురమైన సినీ గీతాలను ప్రతిభావంతంగా ఆలపించారు.కమల శాస్త్రి/మోక్ష/బింగి నరేందర్ గౌడ్/ప్రభాకర్ శాస్త్రి/వెంకట్రావ్/సింసన్/వేణుగోపాలరావు..అతిథులుగా హాజరయ్యారు.వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స ను గాయని రుక్మిణి సాధించారు.రికార్డ్స సర్టిఫికేట్ ను బింగి నరేందర్ గౌడ్ ప్రదానం చేశారు.20మంది గాయనీ గాయకులు రుక్మిణి తో కలసి పాడారు.రాధా కుమారి జయ లక్ష్మి పరిమళ కొండల రావు శ్రీనివాస్ చందు చిన్ను కుమారస్వామి శ్రీరంగం ప్రసాద్ మోహనరావు లు సహాగానం లో పాల్గొన్నారుతూపురాణి - ఆసూరి మరింగంటిల స్ఫూర్తి తో రుక్మిణి ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.ఈ కార్యక్రమం త్యాగరాయ గానసభ లో జరిగింది.

## తెలంగాణ స్పీకర్‌ను కలిసిన అబ్దుల్ బారి

జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి31): తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన జల్ పల్లి మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ భారీ.

## చెరువులో మునిగి యువకుడి మృతి

మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 31) : చెరువులో మునిగి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం మంచాల పోలీస్ స్టేషన్‌లో పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ రవి నాయక్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఆరుట్ల గ్రామానికి చెందిన నూకం మహేందర్ (26) మంగళవారం తన స్నేహితులతో కలిసి ఈత కొట్టడానికి పిసి తండాలోని ఓ చెరువు వద్దకు వెళ్లారు.

## మెరాజ్ కాలనీలో ప్రజలనుంచి ఆర్జీలను స్వీకరించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃటోలిచౌకిలోని మెరాజ్ కాలనీలోగల మజ్లీస్ పార్టీ కార్యాలయంలో కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన స్థానిక ప్రజలనుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగానున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి, సమస్యలను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## అయోధ్యలో అన్నదాన నిర్వహణకోసం బాస్‌కు అనుమతి ఇచ్చిన హనుమాన్ ఘడీ మహరాజ్ కళ్యాణ్‌దాస్ మహరాజ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఅయోధ్యలోని శ్రీరామ మందిరంవద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు హనుమాన్ ఘడీ దేవాలయం ఉత్తరాధికార్ కళ్యాణ్‌దాస్ మహరాజ్ తగిన అనుమతిని ఇచ్చినట్లు భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు అయోధ్యలో ఫిబ్రవరి,20వ తేదినుంచి మార్చి,2వ తేదివరకు ప్రతి రోజు 30వేల మంది భక్తులకు ఉచితంగా అల్పహారం,అన్నదానం,మంచినీటి సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు తగిన అనుమతి లభించిందని బాస్ అధ్యక్షులు కె. రాధాకృష్ణ,ప్రధాన కార్యదర్శి విజయ్‌భాస్కర్,కోశాధికారి రాకేష్‌లు తెలిపారు.

## వన్యప్రాణుల సంరక్షణ ప్రతి పౌరుడు బాధ్యత

### మండల పశువైద్యాధికారి డాక్టర్ రేవతి

కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 31): సహజ సంపద, పర్యావరణం, వన్యప్రాణుల సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని మండల పశువైద్యాధికారి డాక్టర్ రేవతి అన్నారు. బుధవారం జంతు సంక్షేమ పక్షోత్సవాలలో భాగంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని కందుకూరు ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. సందర్భంగా పశువైద్యాదికారులు షాహిన్ షేక్, సంధ్యారాణి, ప్రధానోపాధ్యాయులు మురళిమనోహర్ చారీ మాట్లాడుతూ... వీధులలో తిరిగేవీధికుక్కలు, పిల్లులు, ఆవులు, తదితర జంతువుల పట్ల కరుణతో వ్యవహరించాలన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ జనార్ధన శర్మ అకాల మరణం

## పలువురు జర్నలిస్టుల నివాళులు





నల్లగొండ అర్బన్, మేజర్‌న్యూస్ః మిర్యాలగూడ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ నందిభట్ల జనార్ధన శర్మ (65) మంగళవారం రాత్రి మరణించగా ఆయన పార్థీవ దేహాన్ని స్వగ్రామమైన మిర్యాలగూడకు తీసుకువచ్చి పలువురు సందర్శనార్ధం ఉంచారు. వామపక్ష రాజకీయాలతో మమేకమైన జనార్ధన శర్మ జర్నలిస్టుగా సుదీర్ఘకాలం పాటు ఆంధ్రప్రభ దినపత్రికలో మిర్యాలగూడ, నల్లగొండ జర్నలిస్టుగా పనిచేశారు. విలువలతో కూడిన జర్నలిజం వృత్తిలో అందరిచే గౌరవంగా శర్మ సార్ అని పిలిపించుకున్నారు. అదే విధంగా ఆ ప్రాంత రాజకీయ నాయకులతో, ఉద్యమకారులతో, సహ చర జర్నలిస్టులతో జనార్ధన శర్మకు ఆత్మీయ అనుబంధం ఉంది. అయితే గత కొంత కాలంగా హైదరాబాదులో నివాసం ఉంటున్న శర్మ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. ఆయన అకాల మృతి చెందడంతో పలువురు జర్నలిస్టులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టియూడబ్ల్యూజే, ఐజేయూ రాష్ట్ర నాయకులు పి. ప్రభాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణా రెడ్డి పలువురు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు నాగయ్య, దోటి శ్రీను, మనోజ్, వేణుగోపాల్ రెడ్డి, శ్యామ్, రమేష్, అమిత్, అస్లాం, వెంకన్న తదిరతులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యను తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే



హాలియా, మేజర్‌న్యూస్ : నాగారునసాగర్ నియోజకవర్గ ప్రదాత కాంగ్రెస్ పార్టీ మాజీ సీఎల్పీ కుందూరు జానారెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి నియోజకవర్గ రైతులు సాగర్ ఆయకట్టు కింద వేసిన వరి పొలాలు, మంచినీటి కరువు గురించి ప్రజలు ఎమ్మెలే దృష్టికి తీసుకురావడం జరిగింది. ప్రజల కష్టాలను చూసి, ఉన్నత అధికారులతో మాట్లాడి, పంటలు ఎండిపోకుండా, తాగునీరు, సాగునీరు అవసరాల దృష్టిలో పెట్టుకొని, సాగర్ నీటిని విడుదల చేయించడం జరిగింది. ప్రజలు అందరూ ఆనందం వ్యక్తం చేశారు.

# ఏఐఎస్ఎఫ్ నూతన కాలమానిని అవిష్కరణ

## – ఉప్పల శాంతి కుమార్

భువనగిరి మేజర్‌న్యూస్ఃఅఖిల భారత విద్యార్థి సమాఖ్య 2024వ నూతన సంవత్సరపు కాలమానిని భువనగిరిలో జిల్లా ప్రదాన కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్ చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాటలాడు ఏఐఎస్ఎఫ్ ప్రదాన కర్తవ్యం విద్యార్దుల సమస్యలను పరిష్కరించడం అని తెల్పారు. అదే విదంగా రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న డైట్ చార్జీలను,స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. జాబ్ క్యాలెండర్ ద్వార ఉద్యోగాలను భర్తి




చేయాలని అన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో విసుగు చెందిన నిరుద్యోగుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడాలని అన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా ఉపాధ్యక్షులు సూరారం జానీ,జిల్లా నాయకులు ఎం.జానీ,సాయి చరణ్,సునీల్,శివసాయి తదితరులు పాల్గోన్నారు.

# సమాచార హక్కు వికాస సమితి క్యాలెండర్ల ఆవిష్కరణ

## ఎమ్మెల్యే పద్మావతి



కోదాడ, మేజర్ న్యూస్ : సమాచార హక్కు వికాస సమితి క్యాలెండర్లను ఎమ్మెల్యే పద్మావతి ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్నేని బాబు, సమాచార సమితి నాయకులు కృష్ణారెడ్డి, ముకుందరెడ్డి, చేకూరి శివ, పి ఏసుపాదం, అహ్మద్, ఉపేందర్ రావు, బాజీ, రామారావు, నాగేంద్రబాబు, బుచ్చయ్య, యాదగిరిరావు, రషీద్, సతీష్, బాబురావు, నవీన్ పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి కృషి

## ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్





కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : రెడ్లకుంట గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గంగవరపు లక్ష్మణరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లెల ప్రసాద్ సహకారంతో నిర్మించిన చర్చ్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ముందుంటానన్నారు. జడ్పీటీసీ కృష్ణకుమారి, ఎంపీపీ మల్లెల రాణిబ్రహ్మయ్య, మండల పార్టీ అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి, రేవూరి వెంకటాచారి, ఇర్లా సీతారాంరెడ్డి, మాజీ సర్పంచ్ మరియమ్మ, నాగలక్ష్మి, విజయలక్ష్మి, సైదమ్మ, జ్యోతి, యశోద, శ్రీను, జాను, రామారావు, పాస్టర్ ఎల్లయ్య పాల్గొన్నారు.

# మండలంలో కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీలు

చిలుకూరు, మేజర్‌న్యూస్ ః మండలంలోని ఆయా గ్రామాలలో కలెక్టర్ ఆదేశాల



మేరకు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా స్పెషల్ ఆఫీసర్ రూపేందర్ సింగ్ దుద్యాతండా, శితల్ తండా, నారాయణపురం గ్రామాలలో గ్రామ పంచాయితీలు, అంగన్వాడీ సెంటర్‌లు, నర్సరీలు, పాఠశాలలు, పల్లె దావఖానలు, సిగ్రిగెషన్ షెడ్‌లు తనిఖీ చేయనైనది. నారాయణపురంలో పదవతరగతి పరీక్షల కొరకు మంచి ఉత్తీర్ణత సాధించుటకు విద్యార్థులను తీర్చి దిద్దాలని ఉపాధ్యాయుల బృందంను ఆదేశించనైనది. గ్రామాలలో రాబోయే వేసవిలో నీటి సమస్యయ రాకుండా చూడాలని సంబందిత పంచాయితీ కార్యదర్శులను ఆదేశించనైనది. ఈ కార్యక్రమంలో మండల అధికారి ఈదయ్య, జే త్రిపోతుల గూడెం, బేతవోలు, కొమ్ము బండ తండలో తనిఖీలు నిర్వహించనైనది.

# దేవరకొండ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధిలో నడిపిస్తా

## ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ, మేజర్‌న్యూస్ ః దేవరకొండ మండలం మర్రి చెట్టు తండా గ్రామ పంచాయితీలో కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తానని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. ప్రజా పాలనలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జానీ యాదవ్, పీసీసీ సభ్యులు పీఏ ఎస్ సి చైర్మన్ వేణుధరెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఎంపిటిసి గౌతమి రామ్ సింగ్, సర్పంచ్ శ్రీను, రుక్మారెడ్డి, పాండు అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

## ఎమ్మెల్యే




మర్రిగూడ, మేజర్‌న్యూస్ ః విద్యార్థి దశ నుండే లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్వాయి అనిల్‌రెడ్డి అందజేస్తున్న స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులు సూచించే సూచనలు పాటిస్తూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారికి సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతం పెంచే విధంగా విద్యార్థులను తీర్చి దిద్దాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. అంతకుముందు విద్యార్థులు, ఉపాధ్యాయులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గ్రాండ్ వెల్కమ్ చెప్పారు. మోడల్ స్కూల్ లో ఉన్న పలు సమస్యలపై విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. త్వరితగతిన వాటిని పరిష్కరిస్తామని ఎమ్మెల్యే విద్యార్థులకు హామీ ఇచ్చారు. కస్తూర్బా పాఠశాలలో ఉన్న పలు సమస్యలపై ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు వివరించారు. త్వరలో వాటిని అమలయ్యేలా చూస్తానని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి యాదయ్య, అయితపాక జంగయ్య, భీమనపల్లి సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, కమ్మగూడ సర్పంచ్ నిర్మల, దుర్గయ్య, మర్రిగూడ సర్పంచ్ నల్ల యాదయ్య, ముద్దం నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు జమ్ముల వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.